AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 167 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 26-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం



కర్నూల్ జిల్లాలో రక్షణ శాఖ కీలక పరీక్ష.. డ్రోన్ మిసైల్ టెస్ట్

## వరద ప్రభావిత ప్రాంతాల్లో
# ముందస్తు చర్యలు చేపట్టాలి

### భారీ వర్షాలపై మంత్రి అనిత సమీక్ష

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత సూచించారు.

రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై విపత్తు నిర్వహణ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో మంత్రి సమీక్ష నిర్వహించారు.



విజయవాడ: బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని ఏపీ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నందున మిగతా 2లో

## ఇబ్బందేం లేదు.. ఇంగ్లీష్ పదాలు ఉపయోగించొచ్చు



ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డు బద్దలు కొట్టిన మోదీ

ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు

ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా మోదీ

ఇవాళ్టితో ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 4,078 రోజులు పూర్తి

ఇంతకుముందు ఈ రికార్డు దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేరిట

బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ .. ఆ దేశంతో మిగతా 2లో

## తిరుమల తొక్కిసలాట ఘటన..
# అసలు దోషులెక్కడా చంద్రబాబు

### 23 మంది పీఠాధిపతులు హర్షించారు

తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై కంటి తుడుపు చర్యలకు చంద్రబాబు ప్రభుత్వం జ్యుడిషియల్ కమీషన్ ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు.

ఈ ఏడాది జనవరి 8వ తేదీన వైకుంఠ ఏకాదశి దర్శనం టికెట్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై విశ్రాంత న్యాయమూర్తి ఎం.సత్యనారాయణ మూర్తి కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన విచారణపై భూమన మీడియాతో మాట్లాడారు.



తిరుపతి: తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై కంటి తుడుపు చర్యలకు చంద్రబాబు ప్రభుత్వం జ్యుడిషియల్ కమీషన్ ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. మిగతా 2లో

# భారతీయులను నియమించుకోవద్దు



గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి భారీ టెక్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడం ఆపి.. అమెరికన్లపై దృష్టిపెట్టాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బలమైన సందేశం పంపారు.

గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి భారీ టెక్ కంపెనీలు మిగతా 2లో

# రష్యాలో ఘోర విమాన ప్రమాదం.. 43 మంది దుర్మరణం




ప్రయాణికులతో వెళ్తున్న అంగారా ఎయిర్‌లైన్స్ విమానం చైనా సరిహద్దులో కుప్పకూలింది.

రష్యాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న అంగారా ఎయిర్‌లైన్స్ విమానం చైనా సరిహద్దులో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 43 మంది మృతి చెందినట్లు సమాచారం. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణంగా మిగతా 2లో

## ఆ మాట జేసీ భార్య ఉమక్క చెబితే
# క్షమాపణలు చెబుతా



- తాడిపత్రి రాజకీయ రగడపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
- వైఎస్సార్‌సీపీ హయాంలో జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై పెట్టినవి తప్పుడు కేసులు కావని, అందుకు దగిన ఆధారాలు కూడా ఉన్నాయని అన్నారాయన. మిగతా 2లో

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి
# జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

### మంగళగిరిలో టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు

### ప్రతిఏటా 4 వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ

అధికారులతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష

దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు.

మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మిగతా 2లో



## తలరాతలు మార్చే నేత చంద్రబాబు..
# తలకాయలు తీసే వ్యక్తి జగన్



- ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు అయితే.. తలకాయలు తీసే వ్యక్తి జగన్ అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.
- తిరుపతి నియోజకవర్గంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి నిమ్మల పాల్గొన్నారు.

ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు అయితే.. తలకాయలు తీసే వ్యక్తి జగన్ అని మిగతా 2లో

## కుమ్మక్కు రాజకీయాల
# రూపం బయటపడింది



- రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని ఎంపీ డి.కె. అరుణ విమర్శించారు.
- రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే హైడ్ అండ్ సీక్ రాజకీయ నాటకం కొనసాగుతోందన్నారు.
- ఒక ప్రకటనలో పేర్కొంటూ రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై తీవ్రంగా ఆరోపణలు చేశారు.

రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్?, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని మిగతా 2లో

## రేవంత్ రెడ్డి గొంతులో
# వీరమల్లు ముల్లు దిగింది



- సీఎం రేవంత్ రెడ్డి గొంతులో వీరముల్లు దిగింది అంటూ ప్రముఖ రచయిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.
- సినిమా విడుదల సమయంలో టికెట్ ధరలను పెంచడానికి వీల్లేదని రేవంత్ రెడ్డి అన్నారని హరిహరవీరమల్లు అనగానే పెంచుకోవచ్చని ఎద్దేవా చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి గొంతులో వీరముల్లు దిగింది అంటూ ప్రముఖ రచయిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. సినిమా విడుదల సమయంలో టికెట్ ధరలను పెంచడానికి మిగతా 2లో

## సోనియా గాంధీ రాసిన లేఖ
# నాకు ఆస్కార్ లాంటిది

### కులగణన.. 88 కోట్ల పేజీల్లో సర్వే డేటా

### ఒక్క పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైంది

### ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలి

### కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అనవచ్చు

రాహుల్ గాంధీ ఆత్మతో నా ఆత్మ కలిసినందునే ముఖ్యమంత్రిని అయ్యానని వ్యాఖ్య

కులగణన విషయంలో తెలంగాణ మోడల్ గురించి దేశమంతా చర్చ సాగుతోందన్న ముఖ్యమంత్రి

తెలంగాణ మోడల్ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ అగ్రనేతల సంపూర్ణ మద్దతు: రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ లేఖ రాశారని, ఇది తనకు ఆస్కార్, నోబెల్ బహుమతి వంటిదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అని కూడా అనవచ్చని వ్యాఖ్యానించారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ కులగణన చేయలేదని, అందుకే రేర్ మోడల్ అనవచ్చని అభిప్రాయపడ్డారు.

ఎన్ని అభివృద్ధి, సంక్షేమ పనులు చేసినప్పటికీ, సోనియా గాంధీ రాసిన లేఖనే తనకు గొప్ప అని వ్యాఖ్యానించారు.

ఓబీసీలకు రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ మోడల్ సామాజిక న్యాయం కోసం అన్ని చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి మద్దతు, నిబద్ధతను వ్యక్తం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ లేఖ రాశారని, ఇది తనకు ఆస్కార్, నోబెల్ బహుమతి వంటిదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మిగతా 2లో

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుపై..

దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** పునర్విభజన చట్టం ఆధారంగా. నియోజకవర్గాలను పెంచాలని ప్రొ.పురుషోత్తం పిటిషన్న్ వేసిన పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీంకోర్టు. 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగా.. డీలిమిటేషన్ ఉంటుందన్న సుప్రీంకోర్టు. కేంద్ర ప్రభుత్వం 2026 లో దేశవ్యాప్తంగా జనాభా లెక్కల అనంతరం, జనాభా ఆధారంగా నియోజకవర్గాల స్థాయిని పెంచే విధంగా చర్యలు తీసుకుంటుందని తీర్పునిచ్చింది.

## సినీ నటుడు కమలహాసన్ ఎంపీగా ప్రమాణ స్వీకారం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** సినీ నటుడు కమలహాసన్ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు దీంతో అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తమి ళంలో ప్రమాణస్వీకారం చేసి తమ భాష పై కమల్ మక్కువ చాటుకున్నారు. తమిళంలో ఆయన చేసిన ప్రమాణస్వీకారం పలువురిని ఆకట్టుకుంది. డీఎంకే పార్టీ మద్దతుతో కమల్‌హాసన్,రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన విషయం విధితమే. ఇటీవల కన్నడభాషపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చెన్నైలో ఓ సినిమా ప్రమోషన్ సమా వేశంలో కన్నడభాషను కించపరుస్తూ చేసిన వ్యా ఖ్యలు పెనుదుమారాన్ని రేకెత్తించాయి. కమల్‌హాసన్ క్షమాపణలు చెప్పకపోతే కర్ణాటకలో అతని సినిమాలను బ్యాన్ చేస్తామని కన్నడ ప్రజలు హెచ్చరించారు. అతనిపై పలు కేసులు కూడా నమోదు అయ్యాయి. మొదటినుంచి వివాదా స్పదకుడి కమల్‌హాసన్ పేరుంది. ఏదీఏమైనా ఆయన రాజ్యసభ ఎంపీగాఎన్నిక కావడం సినీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## గౌడ కులస్తుల సమస్యల సాధనకై కృషి చేస్తా

జై గౌడ ఉద్యమం జిల్లా ఉపాధ్యక్షుడు కర్రోళ్ల శేఖర్ గౌడ్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గౌడ కులస్తుల సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తానని జై గౌడ ఉద్యమం జిల్లా ఉపాధ్యక్షుడు కర్రోల శేఖర్ గౌడ్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో నూతనంగా ఉపాధ్యక్షునిగా నియామక పత్రం అందుకున్న అనంతరం మాట్లాడారు. తనపై బాధ్యతను ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు వట్టికూడి రామారావు గౌడ్ మరియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగోల మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై బోడ ఉద్యమం జిల్లా నాయకులు ఇందూరి సిద్ధా గౌడ్, బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివుడిని తడిపిన దోమకొండ గ్రామస్తులు..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** శ్రావణ శుక్రవారం ప్రారంభం కావడంతో దోమకొండ గ్రామంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివలింగాలకు శుక్రవారం కుంభాభిషేకం చేశారు. దోమకొండ శివరాం మందిర్ ఆలయం నుండి మొదలుకొని స్థానిక కుడి చెరువులో నీటిని తీసుకొని దోమకొండ గడికోట లోని మహదేవుని ఆలయం శివలింగం, శివరాం మందిర్ ఆలయం శివలింగం లపై జలాభిషేకం చేశారు. డోలు, సన్నాయి వాయిద్యాల మధ్య భక్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొని జలాభిషేకంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దోమకొండ గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ శివ సాయి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**బాల్కొండ నియోజకవర్గం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని పురాణీపేట్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ శివసాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భీంగల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శివ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సాయి యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా శివ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సాయి యాదవ్ మాట్లాడుతూ,భీమ్‌గల్ మండలంలోని ఇప్పటి వరకు 24 క్యాంప్ లు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. 25వ క్యాంప్ భీంగల్ మండలం పురాణీపేట్ గ్రామంలో నిర్వహించడం జరుగుతుంద అని అన్నారు.ఈ వైద్య శిబిరంలో ఆర్తో, గైనిక్,జనరల్ మెడిసిన్,చిన్నా పిల్లల కు సంబంధించిన పీడియాట్రిక్, అలాగే సీజనల్ వ్యాధులు సేవలు ఉచితంగా అందిస్తుము ఈ అవకాశాన్నీ గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సాయి యాదవ్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొనే డాక్టర్లు డా.గాళ్ళ సూర్య నారాయణ, డా. ప్రదిప్తి, డా.వి జైపాల్,డా.అనిల్ కుమార్, డా.శ్రీకాంత్, డాక్టర్ లతో సేవలు అందిస్తారని మేనేజింగ్ డైరెక్టర్ సాయి కుమార్ అన్నారు.

## సీజనల్ వ్యాధులు బారిన పడిన రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆశీస్సు సంఘ్వాన్ గారు రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి రామారెడ్డి ఆసుపత్రిలో ఉన్నటువంటి సేవల గురించి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశించినారు.. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుచున్నటువంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి చెందడం జరిగింది.. ఇట్టి కలెక్టర్ గారి ఆకస్మిక తనిఖీలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ గారు కలెక్టర్ వెంట ఉన్నారు మరియు జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్ గారు జిల్లా కలెక్టర్ గారి వెంట పాల్గొన్నారు. రెండు రోజుల క్రితం దేమే కలాన్ లో ప్రబలిన అతిసార వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గ్రామస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది తగిన ముందుగా చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ గారు సూచించారు.. విధుల పట్ల అలసత్వం గానీ అశ్రద్ధ వహించినటువంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సురేష్ గారు సరిగ్గా అందుబాటులో ఉండడం లేదని కొందరు గ్రామస్తులు కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చిన నందున షోకాజ్ నోటీస్ జారీ చేయమని కలెక్టర్ గారు ఆదేశించినారు కలెక్టర్ గారి వెంట మండల ప్రత్యేక అధికారి ఇతర రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు...

# రాసిపెట్టుకో బ్రో.! హైదరాబాద్‌లోని ఈ ప్రాంతాలు మరో జూబ్లీ హిల్స్ అవ్వడం పక్కా..

**శేరిలింగంపల్లి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా విమానాశ్రయాల సమీప ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ కొనసాగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని చుట్టుముట్టిన గ్రామాలు, పట్టణాల్లో భూముల ధరలు ఆశ్చర్యకరమైన రీతిలో పెరిగినట్లు తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయ, కరోనా తర్వాతి కాలంలో – అంటే 2021 నుంచి 2025 మధ్య – ఈ పెరుగుదల మరింత వేగంగా నమోదైందని నివేదికలు చెబుతున్నాయి. విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల పరిధిలో డిమాండ్ కొనసాగుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు.

### 2000కు ముందు వందల్లో.. ఇప్పుడెంతో పైకి..

విమానాశ్రయం అభివృద్ధికి ముందు, శంషాబాద్ పరిధిలో భూముల రేట్లు చాలా తక్కువగా ఉండేవి. 1990ల చివరలో చదరపు గజం ధర రూ.500లోపే ఉండేదని అప్పటి రియల్ ఎస్టేట్ డీలర్లు చెబుతున్నారు. కానీ ఇప్పుడీ ప్రాంతం పూర్తిగా మారు రూపం దాల్చింది. శంషాబాద్, బుద్వేల్, సాతంరాయి, మామిడిపల్లి, తుక్కుగూడ వంటి ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, విల్లా ప్రాజెక్టులు భారీగా నిర్మాణంలో ఉన్నాయి. ఇవన్నీ విమానాశ్రయానికి 25-50 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి.

### ఎలా పెరిగాయి ధరలు.?

రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్యార్డ్స్ ప్రకారం, గత ఐదేళ్లలో విమానాశ్రయం సమీప భూగర్భాలు సగటున 74 శాతం ధరల పెరుగుదలను చవిచూశాయి. అపార్ట్‌మెంట్ల ధరలు చదరపు అడుగుకు రూ.6,000 నుంచి రూ.8,000 మధ్యగా ఉండగా, ఇతర



ప్రముఖ ప్రాంతాల్లో అదే చదరపు అడుగు ధర రూ.9,000 నుంచి రూ.11,000 వరకు ఉంది. స్థలాల విషయంలో చూస్తే, విమానాశ్రయం సమీపంలో చదరపు గజం ధరలు రూ.55,000 నుంచి రూ.60,000 మధ్య ఉన్నాయి. అదే సమయంలో ఇతర నగర ప్రాంతాల్లో ఇవే రేట్లు రూ.75,000 నుంచి రూ.80,000 వరకు వెళుతున్నాయి.

### శంషాబాద్ పరిధిలో భవిష్యత్తు!

వాస్తవానికి ఇప్పటివరకు శంషాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి ఆశించిన స్థాయికి చేరలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీవో 111 పరిమితులు, పరిశ్రమలు లేకపోవడం వంటి కారణాలు ప్రధానమైనవని వారు చెబుతున్నారు. అయినప్పటికీ, గత నాలుగైదేళ్లుగా దక్షిణ హైదరాబాద్ వైపు అభివృద్ధి బాగా ఊపందుకుంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఎకరం స్థలానికి రూ.4 కోట్లు పలుకుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో చదరపు గజం రూ.5,000 నుంచి రూ.10,000 మధ్యలో దొరికే అవకాశముంది. విల్లాల ధరలు రూ.కోటికి పైగానే ఉంటున్నాయి.


### అభివృద్ధి పై స్పెషల్ ఫోకస్..

ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా శంషాబాద్, తుక్కుగూడ, మహేశ్వరం ప్రాంతాల్లో మౌలిక వసతుల విస్తరణకు ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. నాగోల్ నుంచి ఆరంఘర్ మీదుగా విమానాశ్రయం వరకు మెట్రో రైలు విస్తరణ (లైన్ 2ఏ) ప్రతిపాదించబడింది. రాజేంద్రనగర్‌లో కొత్త హైకోర్టు భవనం నిర్మాణం జరుగుతోంది. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్యలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరగనుంది, ఇది విమానాశ్రయానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ యోచనలో ఉంది. మహేశ్వరం పారిశ్రామిక హబ్‌గా మారుతోంది. ఇటీవల ఓ జ్యువెలరీ తయారీ యూనిట్‌కు సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరిగింది.

### విమానాశ్రయం చుట్టూ రియల్ భూమ్..

పలు బడా నిర్మాణ సంస్థలు రిటైర్మెంట్ హోమ్స్, టౌన్షిప్‌లు నిర్మించేందుకు భూముల సేకరణ చేపట్టాయి. ఇప్పటికే పలు విద్యాసంస్థలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతున్నాయి. ప్రాంతీయ వలయ రహదారి (%===% పూర్తయ్యే దశలో ఉండటంతో, శంషాబాద్ పరిధి రాబోయే కాలంలో భారీగా అభివృద్ధి చెందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# పేద కార్మికుల సమస్యలను పరిష్కరించి... సంక్షేమ పథకాలు అందేలా చేయాలి



భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** పేద కార్మికుల సమస్యల పరిష్కరించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మంత్రికి వినతి పత్రం అందించిన చైర్మన్ కే. లక్ష్మయ్య బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. పేద కార్మికులు వర్గల్ల గురించి సంక్షేమ పరంగా సహాయం చేయాలని కార్మిక ఉపాధి శాఖ మంత్రిని కలిసి వారి సమస్యలను విన్నవించిన జాతీయ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ కే లక్ష్మయ్య బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. భవన నిర్మాణ కార్మికులు మరియు పేద కూలీలు, కార్మిక వర్గల్లకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా సహాయపడాలని కోరారు. కార్మికులు, పేదలకు కూలీలను అన్ని విధాల ఆదుకోవాలని బీసీ ఫెడరేషన్ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మిక శాఖ మాత్యులు వివేక్ గారికి మేమోరాండం సమర్పించడం జరిగింది. పేదలైన భవన నిర్మాణ కార్మికులు, కూలీలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

### భవన నిర్మాణ కార్మికులు కూలీల డిమాండ్స్ కు పరిష్కారం చూపాలి..

01. డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని అన్ని విధాల సహాయ పడాలని కోరడం జరిగింది.

2. విద్య విషయంలో పేదలకు కార్మిక సోదర సోదరీమణుల వారి పిల్లలకు హాస్టల్లో సీట్లు కేటాయించి ఉచిత విద్య నేర్చుకునే విధంగా సహాయం చేయాలని పేర్కొనడం జరిగింది.

3. వైద్యం విషయంలో ఇన్సూరెన్స్ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధిలో ఉన్న వర్కర్స్ కు హాస్పిటల్స్ లో చికిత్స చేసుకోవడానికి సహాయ పడాలని మనవి చేయడం జరిగింది.

4. విదేశీ విద్యలకు 20 లక్షల రుణం మంజూరు చేయాలని కోరడం జరిగింది.

5. సంఘాలకు స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి సంక్షేమం దృష్టితో సహాయ పడాలని కోరడం జరిగింది

6. గర్భిణీ స్త్రీలకు కాన్పు ఖర్చుల కింద లక్ష రూపాయలు కేటాయించాలని పేర్కొనడం జరిగింది

7. యాక్సిడెంట్లో మరణించిన కార్మికులకు 10 లక్షల సాయం అంబులెన్స్ ఖర్చులు కూడా భరించాలని కోరడం జరిగింది .

8. ప్రమాదం జరిగి ప్రాణం కోల్పోయినప్పుడు లేదా కాలుచేయి అవయవ లోపం జరిగిన కూడా అన్ని విధాల సహాయం చేయాలని కోరడం జరిగింది. అవసరం ఉన్నంతవరకు పేదలైన కార్మికులకు వర్కర్స్ కు సహాయ పడాలని ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకోవాలని మంత్రికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి అనంతయ్య, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మాజీ డిఎస్పి పోలీస్ బంటు రాములు, అనంతయ్య కుమార్ యాదవ్, కార్యదర్శి మేకు నరే ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి కాశీనాథ్, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి కిషన్, సలహాదారు అనంతయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున రావు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి కిష్టయ్య గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ప్రదీప్ మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్మిక సోదరులు కలిసి మెమొరండం అందచేశారు.

## శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ స్కూల్ పరిశీలన...

బి ఆర్ ఎస్ మారబోయిన రవి యాదవ్..





**హైదరాబాద్ ప్రతినిధి కేబి రాజు ,జూలై 25 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ స్కూల్ శుక్రవారం పరిశీలించిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ పాఠశాలలో కనిపించిన చిన్న సమస్యలను తక్షణం పరిష్కరించడానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రాంగణంలో శుభ్రతా లోపాలు కొన్ని తరగతి గదులలో అవసరమైన మరమ్మతులు విద్యార్థులకు సరైన సదుపాయాల అభావం రవి యాదవ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ స్కూల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని.ఈ స్కూల్ సమస్యలను త్వరగా పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని స్కూల్ల శుభ్రత కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించడం అవసరమైన మరమ్మతుల కోసం జీహెచ్ఎంసి అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## బెల్లంపల్లి 1 టౌన్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాస రావును మర్యాదపూర్వకంగ కలిసిన ఎంఆర్పిఎస్ నాయకులు




**బెల్లంపల్లి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 1వ పట్టణ పోలీస్ స్టేషన్ కు ఇటీవల నూతనంగా వచ్చిన ఎస్.హెచ్ ఓ. శ్రీనివాస్ రావును మాదిగ హక్కుల దండోరా నాయకులు శు క్రవారం శాలువా,పూల పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజం మాదిగ మాట్లాడుతూ.. బెల్లంపల్లిలో శాంతి భద్రతలు పట్టణంలోని యువకులు మత్తు పదార్థాలకు గాంజాకు బానిసలు కాకుండా యువ చైతన్యాన్ని రూపు దిద్దాలని అలాగే పలు సమస్యలపై సీఐ శ్రీనివాస్ రావుతో చర్చించామన్నారు.సి.ఐ శ్రీనివాసరావు పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర సీనియర్ నాయకులు అరకొండ శేఖర్ మాదిగ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాతరి కిరణ్ మాదిగ,సీనియర్ నాయకులు ఎక్స్ కౌన్సిలర్ లింగంపల్లి రాములు మాదిగ,ప్రధాన కార్యదర్శి గద్దల కుమారస్వామి మాదిగ,పట్టణ ఉపాధ్యక్షుడు సిరికొండ మహేందర్ మాదిగ,కార్యదర్శి కడప శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు ఎక్స్ కౌన్సిలర్ సముద్రాల శ్రీనివాస్ మాదిగ,సీనియర్ నాయకులు కాంపెల్లి శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారూ...

# మురారి గ్రామంలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం



ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం మురారి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర కాకతీయ కళ్యాణ మండపం పామ్ ఆయిల్ తోటల విస్తరణ మహోత్సవం శు క్రవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఉద్యానశాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించాయి. రైతులకు ఆయిల్ పామ్ మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పామ్ ఆయిల్ మొక్కలు నాటి మాట్లాడుతూ, పామాయిల్ పంట దేశానికి అవసరమైనదే కాకుండా, రైతుకు స్థిర ఆదాయం ఇచ్చే పంటగా నిలుస్తోంది. గండేపల్లి మండలంలోని రైతులు పామ్ ఆయిల్ సాగులో అందరికంటే ముందు వరుసలో ఉంటారని, పామ్ ఆయిల్ ఇక్కడనుండే పంటలు వేయడం ప్రారంభించడం జరిగిందని ఇక్కడి రైతులు పామ్ ఆయిల్ పంట సాగు చేయటంలో శాస్త్రవేత్తలు వంటివారు అని, నీటిసదుపాయాలు తక్కువ గా ఉన్నా పంట దిగుబడి ఏవిధంగా అత్యధికంగా తీయాలో వారికి బాగా తెలుసునని అని తెలిపారు. పతంజలి ప్లాంటేషన్ విభాగాధిపతి వి పట్టాభిరామి రెడ్డి మాట్లాడుతూగండేపల్లి మండలంలో దాదాపుగా ప్రతి ఊరికి ఒక గెలలు సేకరణ కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు అతి దగ్గరగా కొనుగోలు కేంద్రాలు ఉండేట్లు చర్యలు తీసుకొని ఉన్నామని, రైతులకు సేవ చేయటంలో పతంజలి సంస్థ యాజమాన్యం ఎన్ని ఆర్థిక సవాళ్లు ఎదురైనా ముందుకే సాగుతొందని తెలియజేశారు. నూనె గింజల పంటలు అన్నింటి కంటే ఆయిల్ పామ్ పంట నుండే అత్యధిక దిగుబడి వస్తుందని చెప్పారు. ఆయిల్ పామ్ పంట ద్వారా అటు రైతులు, ఇటు కౌలురైతులు సుస్థిరమైన ఆర్థికాభివృది సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా ఏపీ ఎమ్ ఐ పి డి జీవీ వి వరప్రసాద్ ప్రసంగిస్తూ గండేపల్లి మండలం పామ్ ఆయిల్ సాగుకు అత్యంత అనుకూలంగా ఉంటుందని, రైతులు ఈ పంటను సాగు చేయటంలో డ్రిప్ పద్ధతి ద్వారా నీరు మరియు ఎరువులు అందించే విదంగా చెస్తే అత్యధిక దిగుబడి సాధించడం సులభం అని తెలిపారు. ప్రభుత్వం డ్రిప్ పరికరాలపై రాయితీలు ఇస్తోందని సవివరంగా తెలిపారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి విజయలక్ష్మి మాట్లాడుతూ, పామ్ ఆయిల్ సాగులో గండేపల్లి మండలం అగ్రగామిగా ఉంది అని, మండలంలో సుమారుగా 5700 హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగులో ఉన్నదని తెలిపారు. ప్రభుత్వం క్రొత్తగా పంట వేసిన రైతులకు పతంజలి కంపెనీ ద్వారా ఉచితంగా మొక్కలు ఇస్తోందని తద్వారా రైతుకు మొక్కలు రూపేణా హెక్టారుకు 29000, ఎరువులు రూపంలో మొదటి నాలుగు సంవత్సరాలకు 21000 మరియు అంతర పంటల రూపంలో మరియొక 21000 అందచేస్తోందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల




మోహనరావు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, సీనియర్ నేతలు మరిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, మురారి గ్రామ ఉప సర్పంచ్ శ్రీ జాస్తి వసంత్ కుమార్ సుంకవిల్లి రాజుజగ్గంపేట వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు %+% శ్రీనివాస్. జగ్గంపేట ఉద్యాన అధికారిని ఏ శ్రీవల్లి గండేపల్లి ఎండిఓ చంద్రరావు గండేపల్లి ఎంపీపీ చలగల్ల దొరబాబు వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్, పతంజలి సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ వీర్రాజు, ఫీల్డ్ ఆఫీసర్ టీవీఎస్ మణింద్రా క్లస్టర్ ఇంచార్జ్ వి నరేశ్ ఫీల్డ్ సూపర్వైజర్ బి దుర్గా ప్రసాద్ పతంజలి సంస్థ సిబ్బంది, ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# వైసీపీ నుండి పలువురు ముస్లింలుతెలుగుదేశం పార్టీలోచేరిక

## పార్టీ కండువాలతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో గోకవరం టౌన్ కు చెందిన పలువురు ముస్లింలు షేక్ మదీనా సాహెబ్, ఎస్ కే సంటి సాహెబ్, ఎస్కే శ్రీ మదీనా. శ్రీను,ఎస్కే ఫిరోజ్ ఆలీషా, ఎస్ ఎస్ ఎస్కే మహమ్మద్ అలీ, ఎస్ కే పఖిర్ మహమ్మద్, ఎస్.కె పాప సాహెబ్, ఎస్కే రజక్వల్లి, ఎస్.కె మదీనా (చిన్న) తదితర ముస్లిం సోదరులతోపాటువైసిపికాపు నాయకులు వెలిశెట్టి శివ, పదిలం సూరిబాబు తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు కుటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అమరావతి, పోలవరం, నిర్మాణాలను పూర్తి చేసుకుంటూ సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పరుగులు పెట్టిస్తున్న నేపథ్యంలో వైసీపీకి చెందిన అనేకమంది తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోగోకవరం సొసైటీ చైర్మన్ ఘాజింగం సత్తిబాబు, మారిశెట్టి భద్రం, పిల్ల చంటిబాబు, ఎస్ బాబు, గుబ్బలమ్మ గుడి చైర్మన్ ఆచంట రాజు, పోసిన ప్రసాద్, గోకవరం టౌన్ ప్రెసిడెంట్ పైలా శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు గునిపే భరత్, మేడిశెట్టి వీరబాబు, జి.సన్యాసిరావు, వెన్ను వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్



- జె బ్రాండ్ ఛీప్ లిక్కర్ వల్ల లివర్ వ్యాధిగ్రస్తులసంఖ్య పెరిగింది
- రాష్ట్రంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు
- మహిళల ఉసురు తగిలి 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధి రాలేదు
- సీఎం సహాయ నిధి చెక్కులు ఎక్కువగా లివర్ బాధితులకే
- దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం
- మాజీ ఎంపీ బుర్ర తక్కువ మాటలు
- రాజమండ్రి పరువు పోతుందని అతడిని నేను ఏమనడంలేదు
- మిథున్ రెడ్డి పిక్నిక్ కు వచ్చినట్లుగా జైల్లో సదుపాయాలు
- అన్ని పేపర్లెందుకు ఆత్మకథ రాస్తున్నారేమో
- నాడు చంద్రబాబుకు దోమ తెర ఇమ్మన్నా ఇవ్వలేదు
- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ పాలనలో కల్తీ మద్యంతో జగన్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని జె బ్రాండ్లు ఛీప్ లిక్కర్ వల్ల మద్యం సేవించిన ఎన్నోవేల మందికి లివర్ చెడిపోయింథని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. దీంతో లివర్ వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరిగిందని రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారని ఆయన తెలిపారు. ఆర్యాపురం టింబర్ మర్చంట్స్ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు (సీఎంఆర్ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను ఇంతవరకు 149 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ. 1,99,17,774 రూపాయలు చెక్కులు పంపిణీ చేశామని ఇప్పుడు 23 మందికి రూ.11,65,449 విలువ చేసే చెక్కులను అందచేశామని ఆయన చెప్పారు.దీంతో మొత్తం 172 మందికి రూ. 2,10,83,223 అందించామని ఆయన వివరించారు. సీఎం సహాయ నిధి చెక్కులు ఎక్కువగా లివర్ వ్యాధి గ్రస్తులకు అందించామని, దీనిని కారణం జగన్ పాలనలో గత ఐదు సంవత్సరాలుగా ఏపీలో కల్తీ మద్యం విక్రయాలేనని ఆయన అన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నమాటలు కాదని, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారని ఆయన తెలిపారు. ఈ ఆసుపత్రిలో 2020లో లివర్ వ్యాధిగ్రస్తులు ఇన్ పేషెంట్లుగా 8 మంది చేరగా 1,303 మంది ఔట్ పేషెంట్లుగా చికిత్స చేయించు కున్నారని, 2021లో 116 మంది ఇన్ పేషెంట్లు ఉంటే 3,142 మంది చికిత్స చేయించుకున్నారని,2022 లో 167 మంది చేరితే 3,961 మంది ఔట్ పేషెంట్లుగా చికిత్స చేయించు కున్నారని 2023 లో 193 మంది చేరితే 2,394 మంది చికిత్స చేయించుకున్నారని 2024లో 345 మంది ఆసుపత్రిలో చేరితే 4,631 మంది చికిత్స పొందారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. రాజ్యసభలో కూడా ఈ కల్తీ మద్యం గురించి ఒక ఎంపీ ప్రశ్న వేశారని ఆయన తెలిపారు. జగన్ కు స్కాంలు కొత్త కాదని,మద్యం నగదు అమ్మకాలు జరిపి దోపిడీకి పాల్పడ్డారని, ఇది దేశంలోనే అతి పెద్ద మద్యం స్కాం అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారని, ఆయనకు కల్పించిన సదుపాయాలు చూస్తే అతను ఏదో పిక్నిక్ కు వచ్చినట్లుగా ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అన్నివైట్ పేటర్లు ఎందుకని బహుశా మిథున్ రెడ్డి ఆత్మకథ రాస్తున్నారేమో అని వ్యాఖ్యానించారు. గతంలో చంద్రబాబు నాయుడిని ఇదే జైలులో పెట్టినప్పుడు దోమలుకుడుతున్నాయని దోమ తెర అడిగితే ఇవ్వలేదని పైగా వైసీపీ ఎమ్మెల్యే ఒకరు జైలులో దోమలు కుట్టకపోతే రంభ ఊర్వశి వచ్చి కన్ను కొడతారా అని తప్పుడు వ్యాఖ్యలు చేశాడని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తు చేశారు. తనను కూడా అన్యాయంగా జైలులో పెట్టించారని, ఎవరికైనా చట్టబద్ధంగా ఇవ్వాల్సిన సదుపాయాలు కల్పిస్తారుతప్ప ఇలా మిథున్ రెడ్డి కోరినట్లు కాదని ఆయన అన్నారు. వైసీపీ పాలనలో డబ్బే ప్రధానంగా మద్యం అమ్మకాలు జరిపారని కూటమి ప్రభుత్వం మద్యం ఆదాయంపై ఆధారపడలేదని సంపద సృష్టికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇప్పుడు మద్యం తాగేవారు తగ్గారు ఆదాయం పెరిగిందని వైసీపీలోని బుర్రతక్కువ వాళ్ళు అంటున్నారని, మాజీ ఎంపీని సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేస్తున్నారని రాజమండ్రి పరువు పోతుందని అతడి గురించి తాను ఏం మాట్లాడడం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. రాజమండ్రిలో వర్షాలకు పడిన గుంతలను త్వరలో పూడ్చుతామని, 544 గోతులను రూ. కోటి 9 లక్షల అంచనా వ్యయంతో సీసీ, బీటీ రోడ్డు గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలోఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, వై శ్రీను, నందివాడ దినేష్, నల్లం శ్రీను, కంటిపూడి శ్రీనివాస్, తంగెళ్ళ బాబీ, జక్కంపూడి అర్జున్, శెట్టి జగదీష్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, కొల్లి బుజ్జి, మరుకుర్తి రవి యాదవ్, చొప్పెర్ల వీరభద్రరావు, కరగాని వేణు, మళ్ల వెంకట రాజు, దాస్యం ప్రసాద్, దుత్తరపు గంగాధర్, బొర్రా చిన్ని, సలాది ఆనంద్, ఈతలపాటి రవి, చింతపల్లి నాని, చాపల చిన్న రాజు, చింతా జోగినాయుడు, కానేటి ప్రభుదాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసిపి పార్టీ కంకణం కట్టుకుంది ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో, మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్..!





**వింజమూరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ప్రశాంతతకు మారుపేరైన తెలుగు రాష్ట్రాలలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసిపి పార్టీ కంకణం కట్టుకుందని, సమాచార మరియు హౌసింగ్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండల కేంద్రం లోని వింజమూరు పట్టణం యాదవ్ బజార్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారితో కలిసి సమాచార మరియు హౌసింగ్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంత్రి ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు గజమాలతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారిని మంత్రి కొలుసు పార్థసారథిని సత్కరించారు. అనంతం యాదవ బజార్ నందు ప్రతి గడపకు వెళ్లి వారితో సన్నిహితంగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, తదితర పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. వారి వద్ద నుండి సమాధానాన్ని రాబట్టారు. మహిళలు వృద్ధులు పెద్దలు అందరూ ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆనందంగా మాట్లాడారు. టెక్నికల్ ప్రాబ్లం వల్ల పథకాలు అందని లబ్ధిదారులు, పథకాలు అందలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సరి చేసుకుంటే సంక్షేమ పథకాలు అందుతాయని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, వైసిపి నాయకులు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని వీటిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లక్ష కోట్లు పెట్టుబడులే లక్ష్యంగా పరిశ్రమలు స్థాపించి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే పదివేలలక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. బాబు బ్రాండ్ తోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఆ బూసి మళ్లీ అధికారంలోకి రాదని, ముఖ్యమంత్రి చెప్తున్నారంటే, పెట్టుబడుదారులు ఎంత భయపడ్డారు అర్థం చేసుకోవాలన్నారు. బటన్ నొక్కడం తప్పితే ఏ పని చేయని వైసీపీ ప్రభుత్వం, ఏమి చేయలేక రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. గంజాయి, బంగాకు, పరామర్శించడానికి వెళ్లి, ఒకరిని పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి నేరుగా పంచాయతీకి నిధులను అప్పగించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో, పంచాయతీ నిధులను పక్కదారి పట్టించారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో పాటు, అమరావతి నిర్మాణం, పరిశ్రమల స్థాపనకు, కృషి చేస్తుందని, ఇలాంటి ప్రభుత్వానికి అందరూ అండదండగా నిలవాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, దీనిని సహించని వైసిపి నాయకులు, రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రజలు దీనిని తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్. మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న మైనార్టీ సెల్ నాయకులు షేక్ రియాజ్ బొజ్జ నరసింహులు మట్ల లక్ష్మయ్య మట్ల రామయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మరో రెండు మూడు రోజుల్లో ఉపాధి హామీ నగదు కూలీల ఖాతాలో జమ





**రాపూర్ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఏపీలోని ఉపాధి హామీ కూలీలకు (శ్రామికులు) కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రూ.605 కోట్ల వేతన బకాయిలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తం మరో రెండు, మూడు రోజుల్లో జమకానుంది. గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్నవారికి కేంద్రం రూ.2,500 కోట్లకు పైగా వేతనాలు చెల్లించాల్సి ఉంది. గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులకు 2025 మే 28 తర్వాత కేంద్రం ఇప్పటి వరకూ వేతనాలు విడుదల చేయలేదు. ఈ క్రమంలోనే బకాయిలు చెల్లించాలంటూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు ఏపీ ప్రభుత్వం ఇటీవల లేఖ రాసింది. దీంతో రూ.605 కోట్లను కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. మిగతా మొత్తాన్ని దశలవారీగా విడుదల చేయనున్నారు. మరోవైపు ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు అమల్లోకి తెచ్చింది. ఉపాధి హామీ పథకంలోని కూలీలకు ఇకపై డబ్బులు రావాలంటే.. రోజూ రెండుసార్లు ఫోటో తీసి ఆన్‌లైన్‌లో పెట్టాల్సి ఉంటుంది. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం కూలీలను రెండుసార్లు ఫొటో తీసి ఆన్‌లైన్‌లో ఉంచాల్సి ఉంటుంది. ఈ ఫొటోలను నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఉదయం 9 గంటలకు మొదటి ఫోటో.. సాయంత్రం 4 గంటలకు రెండో ఫోటో తీసి అప్‌లోడ్ చేయాలని కేంద్రం సూచించింది. మరోవైపు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీల ఫోటోలు తీస్తారు. ఆ ఫోటోలను పంచాయతీ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీనిపై ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే మండల స్థాయి అధికారులు ఎన్ని ఫొటోలను సరిగ్గా తీశారు, ఎన్ని ఫోటోలను సరిగా తీయలేదనేదీ సరిచూడాల్సి ఉంటుంది. ఇలా అన్ని గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20 శాతం వివరాలను మండలస్థాయి అధికారులు.. జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫొటోను జాగ్రత్తగా భద్రపరచాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల వాసుల కోసం ప్రవేశపెట్టారు. గ్రామీణ పేదల జీవనోపాధిని పెంచడంలో భాగంగా వారికి పని కల్పించేందుకు.. వ్యవసాయ పనులు లేనప్పుడు వారికి ఆదాయాన్ని అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో భాగంగా చెరువులు, కాలువలు, నీటి సంరక్షణ నిర్మాణాలు చేపడుతారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నియంత్రించేందుకు ఈ పథకం తెచ్చారు...

## తండ్రి లేని పేద విద్యార్థినికి చదువు పరంగా సహకారం



**యర్రగొండపాలెం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా పర్యటన లో భాగంగా శుక్రవారం రోజు పొదిలి పట్టణం కి వచ్చిన "రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు" దేవలూటి శంకర్ కి పొదిలి పట్టణానికి చెందిన "కాకర్ల సౌజన్య" తను ప్రభుత్వ ఏపీ మోడల్ స్కూల్ %డ% జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల్లో మంచి ప్రతిభ %ళ% మెరిట్ %రి% కనబరిచానని ఇప్పుడూ ఇంజనీరింగ్ కళాశాలలో %యశీఱఅ% అయినానని నాకు ఉన్నత చదువుల పరంగా మంచి గైడెన్స్ ఇవ్వాలని, మీ సహాయ, సహకారాలు అందించాలని అధ్యక్షులు శంకర్ నీ కోరడం జరిగింది, సౌజన్య వారి అమ్మ గారితో వచ్చి తన చదువుకు సంబంధించిన జిరాక్స్ ప్రతులు కాపీలను అందజేయడం జరిగింది. సౌజన్య విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన అధ్యక్షులు శంకర్ మంచి ఉచిత గైడెన్స్ తో పాటు ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలకు ప్రిపరేషన్ కి %ళ% సన్నద్ధం కావడానికి %రి% తన సహాయ, సహకారాలు అందిస్తనాని విద్యార్థిని సౌజన్య కి మాట ఇచ్చారు.

## గ్రామీణ మహిళల అభివృద్ధికి తోడ్పడుతున్న కూటమి ప్రభుత్వం. ఎంపీడీవో రాజు



**ఆలమూరు, జూలై 25 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటరును ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు సందర్శించారు. అక్కడ తయారు చేసే చేతి వస్తువులను పిల్లల గౌను లు కుట్టే విధానాన్ని పరిశీలించి అక్కడ మహిళలకు మరింత అవగాహన కల్పించి ప్రభుత్వం యొక్క రాయితీలను అర్హులకు ఏ విధముగా వినియోగించుకోవాలో ఎంపీడీవో తెలియజేశారు. అంతేకాకుండా తర్వాత వచ్చే గ్రూపులకు మీరు ఆదర్శవంతమై ఉండాలని మహిళలకు ఎంపీడీవో రాజు వివరించారు.

## ఆశ్రమాలలో వైద్య శిబిరాలు



**జి.మాడుగుల, జూలై 25 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. జ్వరలతో బాధపడుతున్న ఐదు మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఎవరికి మలేరియా లేదని నిర్ధారించుకున్నారు. వర్షాల వల్ల వేడినీరు తాగాలని వైద్యులు సూచించారు. వనవాసి కళ్యాణ ఆశ్రమం ద్వారా బోయితెలి లో వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. బోయితెలి గ్రామంలో 161 మందికి వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ ఆశ్రమం వైద్యులు శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లా ఆదోని పట్టణం 40వ వార్డులో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం లో పాల్గొన్న శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ





**జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అబ్బర్వర్ సుబ్బారెడ్డి గారు, మీనాక్షి నాయుడు గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రంగస్వామి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి,శంకర్, నీలకంఠప్ప, బసవరాజు, కృష్ణారెడ్డి, అప్సర్ భాష, రంగన్న, తిమ్మప్ప, గుడిసె శ్రీరాములు, నరసింహులు, లక్ష్మీనారాయణ, యువరాజ్, నాగరాజు, అల్తాఫ్, అంజి, హుసేని, బ్రహ్మ, బిచ్చ అంజనప్ప,బాబులు, మహేష్, వెంకన్న, రసూల్, మహానంది, గిడ్డయ్య,శివ, కిష్టప్ప, వీరేష్, హర్ష, శ్రీదేవి, శ్రీరాములు, గోపాల్, పాల్గొనడం జరిగింది.

## గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై శిక్షణ



**యర్రగొండపాలెం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై గ్రామీణ వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్య ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవర యదిద్య మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అధికంగా జ్వరాలు, విరోచనాలు, జలుబు, దగ్గు, కండ్లకలక. చర్మ వ్యాధులు వంటి అనేక రకాల సీజనల్ ఇన్ఫెక్షన్లకు లోనవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నితమైన వర్గాలు ఈ వ్యాధులకు తేలికగా గురవుతారని పేర్కొన్నారు. వీటిపై గ్రామీణ వైద్యులు పూర్తి అవగాహనతో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సమర్థవంతంగా చికిత్సలు అందించాలని సూచించారు. చిన్న జ్ఞానంతో, అనుభవం లేకుండా మందులు. ఇవ్వడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రతి గ్రామీణ వైద్యుడు తన పరిధిలో మాత్రమే చికిత్సలు, అందించాలని తెలిపారు. అవసరమైతే తక్షణమే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలకు రోగులను పంపించాలని సూచించారు. నిర్దిష్ట మార్గదర్శకాలు పాటిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామీణ వైద్యులు ఒక నిబద్ధతతో ముందుకు రావాలని చెప్పారు. శిక్షణ అనంతరం గ్రామీణ వైద్యులకు ఓరియంటేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు డాక్టర్ దేవర యదిద్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ వలీ సాహెబ్,అధ్యక్షుడు పి జాషువా , ప్రధాన కార్యదర్శి టి మస్తాన్ రెడ్డి, కోశాధికారి పి ఇస్మాయిల్ ఖాన్ తోపాటు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**యర్రగొండపాలెం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో జరగే సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ సీపీఐ పేదల పార్టీ అని అధికారం ఉన్నా లేకపోయినా నిరంతరం కార్మికుల, పేదల అభివృద్ధి కోసం పార్టీ కృషి చేస్తుందని ఆయన వివరించారు. అనంతరం మహాసభలను విజయవంతం చేయాలని పట్టణంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, కె.గురవయ్య, ఎస్కే దస్తగిరి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 26-07-2025

## బిజెపి జిల్లా నూతన కార్యవర్గ సభ్యునిగా చుండి హరిగోపాల్ రెడ్డి



**దుత్తలూరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ నెల్లూరు పార్లమెంటు సంస్థాగత నియామకాలలో భాగంగా జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి దుత్తలూరు మండల మాజీ బిజెపి అధ్యక్షుడు చుండి హరిగోపాల్ రెడ్డి ని నెల్లూరు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడుగా నియమిస్తూ అధికారిక ప్రకటన విడుదలచేశారు. ఇందులో భాగంగా చుండి హరిగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,నాకు జిల్లాలో పార్టీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పీ వీ ఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈ నియామకం తనలాంటి ఎందరో సామాన్య కార్యకర్తలను ప్రోత్సాహాన్ని ఇచ్చి, పార్టీ సంస్థాగతంగా ఎదిగేందుకు తోడ్పడుతుందన్నారు. ఈ నియామకం పట్ల బిజెపి దుత్తలూరు మండల అధ్యక్షులు లెక్కల వెంగళ్ రెడ్డి మరియు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు హరి గోపాల్ రెడ్డికిశుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మరక్షణ ఆత్మగౌరవ రాజ్యాధికారం సాధన పోరాట సదస్సు ను విజయవంతం చేయండి...

దళిత బహుజన పార్టీ జిల్లా ఇంచార్జ్ ఎమ్ రామచంద్ర పిలుపు...




**దుత్తలూరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 31వ తేదీన నెల్లూరు లోని డాక్టర్ అంబేద్కర్ భవన్ లో జరగనున్న దళితుల ఆత్మరక్షణ, ఆత్మ గౌరవ రాజ్యాధికారం సాధన పోరాట సదస్సు ను విజయవంతం చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా ఇంచార్జ్ ఎమ్ రామచంద్ర పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఈ నెల 31 వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు అంబేద్కర్ భవన్ లో సదస్సు జరుగుతుందని, అనంతరం నగరం లో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు . అదేవిధంగా ఈ కార్యక్రమానికి దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ముఖ్య అతిధి గా వస్తున్నారని అన్నారు. అలాగే మాలమహానాడు జాతీయ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ వి ఎల్ రాజు ప్రధాన వక్త గా పాల్గొంటారని తెలిపారు. మరియు దళిత బహుజన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ హాజరవుతారని, దళిత ఉద్యమం నాయకులు, డాక్టర్ అంబేద్కర్ వాదులు, అణగారిన బాధితుల సమాజం అంతా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పార్టీ జిల్లా ఇంచార్జ్ ఎమ్ రామచంద్ర ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు.

## జమీన్ రైతు ఓ బ్లాక్ మెయిల్ పత్రిక

వి పి ఆర్ పై అసత్య ప్రచారాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి లేదా తగిన బుద్ధి చెబుతాం

రూప్ కుమార్ యాదవ్

- జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తున్న డోలేంద్ర ప్రసాద్ కు తగిన బుద్ధి చెబుతాం.
- జమీన్ రైతు అబద్దపు రాంతలను తీవ్రంగా ఖండిస్తున్నాం.
- విపిఆర్ పై అబద్ధపు కథనాలు రాసిన డోలేంద్రప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి.



**నెల్లూరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, టిడిపి నాయకులు కమలాకర్ రెడ్డి.జమీన్ రైతు పత్రిక అధిపతి డోలేంద్ర బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని నెల్లూరు కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తున్న డోలేంద్ర ప్రసాద్ కు తగిన బుద్ధి చెబుతామన్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరిట ప్రసాద్ రాసిన దుర్గమార్గపు కథనాలను ఖండిస్తున్నామని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిపై ఇప్పటికే పలుమార్లు కథనాలు రాసినా నిజా నిజాలు తెలుసుకొని రాస్తారులే అన్న ఆలోచనతో సైలెంట్ గా ఉన్నామని, కానీ జమీన్ రైతు పేపర్ హద్దులు దాటుతుండడంతో నిలదీయాల్సి వచ్చిందని చెప్పారు. ఆయన రాసిన కథనానికి సంబంధించిన ఆధారాలను అడిగామని, ఎలాంటి సమాధానం చెప్పలేదన్నారు. ఎవరు డబ్బులు ఇచ్చారు నిరూపించాలని గట్టిగా ప్రశ్నించారు. ఆధారాలు ఉంటే రాయడంలో తప్పు లేదని కానీ ఇలా అవాస్తవాలు రాస్తూ విపిఆర్ గారిని డీఫ్రెమ్ చేయాలని చూడటం సహించలేమన్నారు. రాజకీయాల్లోకి రాకముందే అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఘనత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిది అన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమం చేసిన ఆయనపై దురుద్దేశంతో ఇలాంటి రాతలు రాయడాన్ని సభ్య సమాజ అంగీకరించదని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు కథనాలు రాయడం మంచి పద్ధతి కాదని, మరొకసారి ఇలాంటివి జరిగితే తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వేమి రెడ్డి గారిపై చేసిన ఆరోపణను నిరూపించాలని డిమాండ్ చేస్తే దానికి డోలెంద్రప్రసాద్ నీళ్లు నమలారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఆఫీసు కడుతున్న విషయాన్ని కూడా వక్రీకరించడం దారుణం అన్నారు. గతంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి దగ్గర నుంచి ఎంత లబ్ధి పొందావో గుర్తు తెచ్చుకోవాలని చెప్పారు. విపిఆర్ గారి గురించి ఆరోపణలు చేస్తే నమ్మేస్థితిలో నెల్లూరు ప్రజలు లేరని స్పష్టం చేశారు. ఇప్పటికైనా డోలెంద్ర ప్రసాద్ తన తప్పును గమనించి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని తేల్చి చెప్పారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలి

రాజేంద్రపాలెం వైద్యాధికారి హేమంత్.



**కొయ్యూర అల్లూరి జిల్లా జూలై 25 (అఖండ భూమి న్యూస్):** వాతావరణలో మార్పులు, వర్షాల పెరుగుతున్న తరుణంలో ఆశ్రమాల్లో విద్యార్థినీలు సీజనల్ గా ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రపాలెం ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖాధికారి హేమంత్ అన్నారు. కొయ్యూరు మండలం రావాణాపల్లి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో హెచ్ ఏం మృదుభాషిణి, సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాఠశాల వద్ద నిర్వహించిన వైద్య శిబిరంలో బాలికలకు వైద్య పరీక్షలు జరిపి సాధారణంగా ప్రబలే జలుబు, దగ్గు వంటి వాటికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి హేమంత్ విద్యార్థినీలతో మాట్లాడుతూ ప్రస్తుతం చోటు చేసుకున్న అధిక వర్షాల మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కాచిన నీళ్లనే తాగాలని, వేడి పదార్థాలనే తీసుకోవాలని చూసించారు. వ్యాధుల సీజన్ కావటంతో ముందస్తు జాగ్రత్తలతో వ్యాధులు దరిచేరవని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో సిహెచ్ ఓ ప్రశాంత్ కుమార్, హెచ్ వి లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్, ఎంపి హెచ్ పి, హాస్టల్ వార్డెన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరాడ పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన కురుపాం ఎమ్మెల్యే



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు కొమరాడమండలంలో పర్యటనలో భాగంగా కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్ %ఢ% కురుపాం శాసనసభ్యురాలు తోయకలి జగదీశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న కారణంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యం సక్రమంగా అందుతుందో లేదో అని రోగులకు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎమ్మెల్యే వెంట కొమరాడ మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ,, ఎం సాయి ప్రసాద్



**సీతారాంపురం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** సీతారాంపురం మండలం ఎంపీడీవో గా ఎం, సాయి ప్రసాద్ శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు, ఈయన గతంలో మర్రిపాడు మండలంలో డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరిస్తూ బదిలీలలో భాగంగా ఎంపీడీవో గా సీతారాంపురం మండలానికి బదిలీ అయ్యారు, ఇక్కడ గతంలో పని చేస్తున్న భాస్కర్ దర్ఘకాలిక సెలవుపై వెళ్లడం జరిగింది, మండలంలోని సమస్యలపై ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిష్కరిస్తామన్నారు, ఈయనకు ఆఫీస్ సిబ్బంది శు భాకాంక్షలు తెలియజేశారు,

## పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుండి ఏలేరు రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసిన జగ్గంపేట, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రామవరం వద్దగల పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పేజ్ టు నుండి ఏలేరు రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసేందుకు ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట, ప్రత్తిపాడు శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఎం శ్రీనివాసరావు హాజరయ్యారు. వారికి ఇరిగేషన్ అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి ఏలేరు రిజర్వాయర్ లోకి లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ లోకి నీటిని నింపేందుకు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటుచేసిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుండి నీటి ని విడుదల చేసామని ఈరోజు ఏలేరు రిజర్వాయర్ చూసుకుంటే పది టీఎంసీల నీరు మాత్రమే ఉందని దీనివల్ల రాబోయే రోజుల్లో ఆయకట్టు రైతులకు ఇబ్బంది కలుగుతుందని ఈరోజు మేమందరం కలిసి నీటిని విడుదల చేశామని ముఖ్యంగా ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఏర్పడిన తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం అన్నారు. ప్రాజెక్టులోకి వచ్చే నీరు 500 క్యూసెక్కులు రావాల్సి ఉండగా 2200 క్యూసెక్కులు వస్తుందని పది రోజులుగా 900 క్యూసెక్కుల నీరు బయటికి పంపుతున్నారని నాట్లు వేయడం మొదలుపెట్టారు. కాబట్టి 12 వందల క్యూసెక్కుల నీటిని వదలాలని దానివల్ల ధాలాండ్ వరకు నీరు వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఏలేరు ఆయకట్టులోని కాలవలను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసుకుని రాబోయే రోజుల్లో రెండు పంటలకు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని నీటి సామర్థ్యం పెంచేందుకు పురుషోత్తపట్నం నుండి ఆరు టీఎంసీలు నీటిని లిఫ్ట్ చేసేందుకు కూడా ఏర్పాటు చేస్తున్నామని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, అడబాల వెంకటేశ్వరరావు, వీరం రెడ్డి కాశి బాబు, పాఠం శెట్టి మురలీకృష్ణ, భూపాలపట్నం ప్రసాద్, పాఠం శెట్టి రవి, నీలం శ్రీను, కుర్ల చినబాబు, %D%. శ్రీనివాసులు %EE V%.ప్రసాద రావు %DEE,. S%. ఉమాదేవి %AEE, S%. నవీన్ సంతోష్ %రాజుజు,ా%. రజనీకాంత్ %రాజుజు% జగంపేట, ప్రత్తిపాడు, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాకింత విషమిచ్చి తిప్పలో మైనింగ్ తోవ్వేసుకోండీ గ్రామస్తులు ఆవేదన

**వరికుంటపాడు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి నియోజకవర్గం లోని వరికుంటపాడు మండలంలో ప్రజాభిప్రాయ సేకరణ సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ అధికారులు పాల్గొన్నారు వరికుంటపాడు మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో ఉన్నటువంటి ఒక చిన్న కొండతిప్పలో మైనింగ్ త్రవ్వి తీసుకోవడానికి ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించడం జరిగింది ఈ సభలో జంగారెడ్డి పల్లి గ్రామస్తులు నోరులేని మూగజీవాలకు జీవన ఆధారమైన ఈ చిన్న తిప్పను తవ్వి మైనింగ్ తీయవద్దు అని అధికారులు ఎదుట విలపించారు అయినా అధికారులు కనికరించకపోవడంతో మాకు ఇంత విషమిచ్చి చంపేసి తర్వాత తవ్వకాలు జరుపుకొండిని ఆవేదన వ్యక్తం చేశారు ఎంతకు అధికారులలో కదలిక రాకపోవడంతో అసలు మాకు చెప్పకుండా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా చేస్తారు అని నిలదీశారు ఈ ఉదంతం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో వరికుంటపాడు మండలం జంగం రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ లో చోటుచేసుకుంది గత ప్రభుత్వం జంగం రెడ్డిపల్లి కు సంబంధించిన తిప్పను(16.720) హెక్టార్ల మేర పోచ వెంకటరెడ్డి కంపెనీకి మైనింగ్ కి అనుమతి ఇచ్చింది ఆ కంపెనీ గతంలోలాగా గుట్ట చప్పుడు కాకుండా పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు అన్నారు తిరిగి సంస్థకు అనుమతులు ఇచ్చేందుకు గ్రామంలో దండోరా వేయించకుండానే ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు ఇది తెలిసిన స్థానికులు సభను అడ్డుకున్నారు అక్కడికి వచ్చిన కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ ఎదుట మూకుమ్మడిగా నిరసన తెలిపారు గ్రామస్తులకు చెప్పకుండా సభ ఎలా నిర్వహిస్తారని మండిపడ్డారు తిప్పపై జీవాలు మేపుకొని జీవనం కొనసాగిస్తున్నామని ఆ తిప్ప లేకపోతే ఇల్లు ఖాళీ చేసి వెళ్లి పోవాల్సి వస్తుందని అందుకే మైనింగ్ రద్దు చేయాలని సర్పంచి కొండిపోగు దిలీప్ కుమార్ గ్రామస్తులు వేడుకున్నారు వీరి గోడు ఏమాత్రం పట్టించుకోని అధికారులు రేపటినుండి పనులు ప్రారంభిస్తారని చెప్పడంతో స్థానికులు మండిపడ్డారు గ్రామస్తులు సభకు రాకుండా నాయకులు ఒత్తిడి తెస్తున్నారు పోలీసులు అయితే గస్తీ పేరట అడుగడుగున తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు అన్నారు అని



ఆరోపించారు ఈ నిరసన జాప్యం పై సబ్ కలెక్టర్ స్పందిస్తూ మీ అభిప్రాయాలను పై అధికారులకు పంపుతామని అక్కడ నుండి వెళ్లిపోయారు.

## బంగారు కుటుంబం పేరుతో మోసం

మండల మహిళాదుక్షురాలు శ్రీమతి జక్కు నాగమణి



**గొలుగొండ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బంగారు కుటుంబం పథకం ఓ మాయ కుటుంబమని, అందులో ఉన్న నియమాలు,నిబంధనలు అధికారులు సమావేశాల్లో వివరిస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని గొలుగొండ వైస్ ఎంపీపీ మరియు మండల వైయస్సార్సీపి మహిళా అధ్యక్షురాలు శ్రీమతి జక్కు నాగమణి హెద్దేవా చేశారు. ఎన్నో మాయ మాటలు చెప్పి మోసం చేసి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఇంకను ప్రజల్ని మభ్య పెట్టడం మోసం చేయడం చంద్రబాబు కు అలవాటుగా మారిపోయిందని ఆమె ఆరోపించారు. బంగారు కుటుంబ పథకానికి ఎంపిక కావాలంటే, గతంలో ప్రభుత్వం ద్వారా ఏ విధమైన పథకాలు తీసుకోకుండా ఉండాలని అలాగే ప్రస్తుతం ఉంటున్న ఇంటికి విద్యుత్ సౌకర్యం కానీ, ప్రభుత్వం మంజూరు చేసిన మంచినీటి కుళాయి కూడా ఉండకూడదు అని లబ్ధిదారుడు దగ్గరలో ఉన్న బావికో, బోరుకో, గెడ్డకో వెళ్లి నీరు తెచ్చుకోవాలని పాతకాలంలో కిరోసిన్ తో వెలిగించే దీపాలతో జీవించాలని అటువంటి దిన స్థితిలో ఉన్నటువంటి వారికే ఈ పథకం వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారని నాగమణి అన్నారు. అటువంటి అవకాశం నేడు సమాజంలో ఉన్నదా అని ఆమె ప్రశ్నించారు. జగనన్న నేతృత్వంలో గత ప్రభుత్వంలో ఇల్లు లేని వారికి స్థలము ఇచ్చి ఇల్లు కట్టించి ఉచితంగా కరెంటు మీటర్ వేయించి ఇంటికి త్రాగునీరు కుళాయి వేయించారు . అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే సంకల్పం లేకే ఈ విధమైన ని మంచి చేయాలని సంకల్పంతో జగనన్న వలె మంచి పథకాల రూపొందించాలే తప్ప ఇటువంటి తప్పుడు పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను మభ్య పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వాలు ఏర్పడి 14 నెలల అయినప్పటికీ నేటికీ అర్హత పొందినవారికి ఒక కొత్త పింఛను ఇవ్వలేకపోతున్నారని ఇటువంటి తప్పుడు పథకాలతో ప్రజలను మభ్యపెట్టి కాలం వెళ్లబుచ్చడానికే కార్యక్రమాల రూపొందిస్తున్నారో తప్ప ప్రజలకు మేలు చేయడానికి కాదని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మంచి చేయాలని సంకల్పంతో ఆలోచించి ఎన్నికల హామీల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామల పరిచి ప్రజల మన్నలను పొందాలని నాగమణి హితువు పలికారు

## మనీ స్కామ్ సూత్రదారి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

- జిల్లాలోనే అతి తక్కువ మెజారిటీ గాలి లోగెలిచింది ప్రతాప్ రెడ్డి
- మద్యం కుంభకోణంలో మాజీ ఎమ్మెల్యే ప్రమేయం
- విషయం పక్కదారి పట్టించడానికే పిచ్చి కూతలు
- వైసీపీ ఉనికిని చాటుకోవడానికే ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి పై విమర్శలు
- ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే దిగజారుడు వ్యాఖ్యలు
- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పై మండిపడ్డ తెలుగుదేశం పార్టీ నాయకులు




**కావలి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అనంతార్థ అసోసియేట్ మనీ స్కాంలో సూత్రధారి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, దావులూరి దేవకుమార్, బాల గురుస్వామి, దేవరకొండ శ్రీను, పద్మావతి శ్రీదేవి, తిరివీధి ప్రసాద్, జనసేన నాయకుడు సిద్దు మాట్లాడారు. అనంతార్థ అసోసియేట్ వ్యవస్థాపకులు, మనీ స్కామ్ ప్రధాన నిందితుడు సుభాని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కి కర్ణాటక లో పరిచయం కావడం, 2021 లో కావలి లోని తన నివాసానికి సమీపంలో వ్యాపారం ప్రారంభించడానికి సహకారం అందించడం జరిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ కంపెనీకి ఏజెంట్లు గా వైసిపి వాళ్లే ఉండటం జరిగిందని తెలిపారు. వ్యాపారం సజావుగా సాగడానికి సహకారం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కు సుభాని ప్రతినెలా కొంత కమిషన్ ను పంపడం జరుగుతూ ఉండేదని తెలిపారు. 2024 కూటమి ప్రభుత్వం ఏర్పడి, ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డి గెలిచిన తరువాత కొంతమంది బాధితులు ఎమ్మెల్యే ను కలవడం జరిగిందని తెలిపారు. దీనిపై విచారణ చేపట్టవలసిందిగా పోలీస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడం జరిగిందని తెలిపారు. దీనిలో 30 కోట్ల వరకు స్కామ్ జరిగినట్లు సమాచారం ఉన్నదని తెలిసి 29 మందిని ముద్దాయిలుగా నిర్ధారించి, సుభాని ని యలసిరి బ్రహ్మానందం ను అరెస్ట్ చేయడం జరిగిందని, మిగిలిన వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సుమారు రూ. 12 కోట్ల వరకు డబ్బులు, ఆస్తులను పోలీసు వారు సీజ్ చేయడం జరిగిందని, కోర్టు ద్వారా ప్రజలకు ఆ మొత్తాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మనీ స్కాం విషయంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. రెండుసార్లు గాలిలో గెలిచిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జిల్లాలోనే అతి తక్కువ మెజారిటీతో బయటపడ్డాడని, ప్రస్తుత ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కావలి చరిత్రలోనే రికార్డు మెజారిటీతో గెలుపొందాడని గుర్తు చేశారు. మద్యం కుంభకోణంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రమేయం ఉండటంతోనే, దానిని పక్కదారి పట్టించడానికి ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మద్యం కుంభకోణంలో మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ కావటం తథ్యమని తెలిపారు. విషయం పక్కదారి పట్టించడం కోసమే మాజీ ఎమ్మెల్యే పిచ్చి కూతలు కూస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. నిజమైన నిజాయితీపరుడు కావలిని అభివృద్ధి చేయగల నాయకుడు కావ్య క్రిష్ణారెడ్డి మాత్రమే అని తెలిపారు. గతంలో గంజాయికి, డ్రగ్స్ కి నిలయమైన కావలిని, ప్రశాంత కావలిగా డ్రగ్స్ రహిత కావలిగా చేయడంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కృషి ఎనలేనిదని తెలిపారు. ఈ మనీ స్కామ్ లో టిడిపి వాళ్లు ఎవరూ లేరని 2021 లో ప్రారంభమైన ఈ మనీ స్కాంలో అంతా వైసిపి వాళ్లే ఉన్నారని తెలిపారు. వైసీపీ తన ఉనికిని చాటుకోవడానికి ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. వైసీపీలోని ప్రతి స్కీం వెనక ఒక స్కాం ఉంటుందని తెలిపారు. మద్యం కుంభ కోణంలో మాజీ ఎమ్మెల్యే ను సిట్ అరెస్ట్ చేయబోతుందని తెలిసి, దానిని డైవర్ట్ చేయడానికి సుభాని అరెస్ట్ అయిన 5 నెలలు తరువాత ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కావలిలో గత వైసీపీ హయాంలో వలె ఎక్కడ కూడా దందాలు జరగటం లేదని, ప్రశాంతంగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నారని, స్వేచ్ఛా వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..!

జలదంకి ఎస్సై సయ్యద్ లతీ ఫున్నిసా...!



**జలదంకి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జలదంకి ఎస్సై సయ్యద్ లతీ ఫున్నిసా కోరారు. జలదంకి లోని స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లతీ ఫున్నిసా మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలను క్షుణ్ణంగా వివరించారు. ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమశిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు విక్రయాలు చేస్తున్న వారి సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు వింధ్యవళి, పాఠశాల సిబ్బంది, ఏఎస్ఐ హరిబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## కార్వేటి నగరం మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలం లో.,మొదటి సంవత్సరం




**కార్వేటి నగరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కార్వేటి నగరం మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలం లో.,మొదటి సంవత్సరం సిఇసి, బైపిసి చదువుతున్న విద్యార్థులకు.,చిత్తూరు జిల్లా గౌరవ కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ శ్రీయుత సుమిత్ కుమార్ గారి సహకారంతో.,యూనిఫామ్ వితరణ చేసిన., ఏపీ మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న., ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జనసేన పార్టీ కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల ఉపాధ్యక్షులు విజయ్, సెల్వి, ప్రధాన కార్యదర్శి ఉదయ్,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సీనియర్ నాయకులు హేమ పాల్గొన్నారు.

అఖండ భూమి
శనివారం 26-07-2025

# ఆపత్కాలంలో మనకు అండగా నిలిచే ముఖ్యమంత్రి ఉండటం ప్రజలకు వరం : ప్రత్తిపాటి



సీఎం.ఆర్.ఎఫ్ సాయం వేలమంది

## ప్రాణాలు కాపాడింది....

**చిలకలూరిపేట జులై 25 ( అఖండ భూమి న్యూస్):** అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఇప్పటికే వేలమంది ప్రాణాలు కాపాడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని ప్రత్తిపాటి లబ్ధిదారులకు, అనారోగ్యబాధితుల కుటుంబసభ్యులకు అందించారు. 43 మంది లబ్ధిదారులకు రూ.24.13 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేసిన ప్రత్తిపాటి లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలు... తీవ్రమైన జబ్బులు... ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) సాయం కొత్త వెలుగులు నింపుతోందని ప్రత్తిపాటి చెప్పారు. ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాల్లోని వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఖరీదైన వైద్యసేవలు అందిస్తున్న కూటమిప్రభుత్వంపై ప్రజలు చెక్కుచెదరని విశ్వాసంతో ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు ఆపత్కాలంలో సదా ప్రజలవెన్నంటి నిలుస్తున్నారని, అటువంటి నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా మనందరికి వరమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, నాయకులు తదితలున్నారు.

# పేదలు ఆర్థికంగా బలపడాలంటే సుదీర్ఘకాలం చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండాలి : ప్రత్తిపాటి

## అమరావతి.. పోలవరం పూర్తిచేసి.. ప్రజలకు మంచి చేయాలని చంద్రబాబు తపన పడుతుంటే, జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడు

**చిలకలూరిపేట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అవగాహనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న గట్టి నమ్మకంతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారని, ఒకే ప్రభుత్వం.. ఒకే నాయకుడు అధికారంలో ఉంటే ప్రజలు ఆర్థికంగా బలపడటంతో పాటు.. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ఆయన నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాల్లో పర్యటించారు. జోరువర్షంలోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడు ప్రజల సమస్యలు పరిష్కరించి.. వారికి మేలుచేయాలని చంద్రబాబు తపన పడుతుంటే.. జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి జగన్ ను గెలిపించినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అమరావతి.. పోలవరం నిర్మాణాలు, రాష్ట్రాభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గమనించి, తమ బిడ్డల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, అభివృద్ధి కోసం ఆయన పడుతున్న ఆరాటాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్ వెయ్యి





పింఛన్ ఐదేళ్లు పెంచితే.. చంద్రబాబు ఒకేసారి పెంచి, మాట నిలబెట్టుకున్నారు ఒక్క సాతులూరులోనే నెలకు రూ.47లక్షల పింఛన్లు ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్న ప్రత్తిపాటి... రూ.1000 పింఛన్ పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందన్నారు. చంద్రబాబు ఒకేసారి వెయ్యి పెంచి, పింఛన్ల సొమ్ము మొత్తం ఒకేసారి అందించారన్నారు. తల్లికి వందనం సాయం తన నలుగురు బిడ్డలకు ఇచ్చారని ఒక తల్లి చెప్పిందని, ఆమె కళ్లల్లో సంతోషం చూశాక చాలా ఆనందం కలిగిందన్నారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద రైతులకు రూ.20వేల ఆర్థిక సాయం అందనుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానుందని, తర్వాత నిరుద్యోగ భృతి అందివ్వడంతో ప్రభుత్వ హామీలు అన్ని అమలయినట్టేనన్నారు. ఆడబిడ్డ నిధి హామీని కూడా ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని.. ఆర్థిక సమస్యల వల్ల పీ-4 ద్వారా అమలుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, గట్టినేని రమేష్, ఇనగంటి జగదీష్,




వెంకటరామిరెడ్డి, భాస్కరరెడ్డి, కొండా రెడ్డి, ప్రకాశం, శోభారాణి, నార్నే కోటయ్యస్వామి, జంపని వసంతరావు, నార్నె శ్రీనివాసరావు, కమ్మ శ్రీనివాసరావు, ఐనవోలు రాధ, బయ్యన శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

# నిమ్జ్ (నిమజ్) కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



## నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య. నిమ్జ్ ను సందర్శించిన కలెక్టర్. నిమ్జ్ లో మౌలిక వసతుల పరిశీలన.





**(జహీరాబాద్ ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** జహీరాబాద్‌లో ఏర్పాటవుతున్న నిమ్జ్ (నిమజ్) కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఝరాసంగం మండలం చిలపల్లి తండాలోని నిమ్జ్ భూములను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ మాధురి,నిమ్జ్ అధికారులతో కలిసి పరిశీలించారు . నిమ్జ్ భూముల మ్యాప్ ను పరిశీలిస్తు , ఇప్పటివరకు సేకరించిన భూముల వివరాలను పరిశీలింస్తూ . ఇంకా సేకరించవలసిన భూములను వేగవంతంగా సేకరించాలని అధికారులను ఆదేశించారు . ఈ సందర్భంగా నిమ్జ్ లో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నిమ్జ్ ప్రత్యేక అధికారి, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... నిమ్జ్ ప్రాజెక్టు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో చర్చించి వీలైనంత త్వరగా భూ సేకరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు భూముల కోల్పోతున్న రైతుల సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు . భూముల సేకరణ విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిమ్జ్ ఏర్పాటు అయ్యే ప్రాంతాన్ని కలియ తిరుగుతూ అధికారులకు పలు సూచనలు చేశారు.నిమ్జ్ లో మౌలిక వసతుల ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏ ప్రాంతాల్లో ఇంకా భూసేకరణ జరపాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.నిమ్జ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని అనంతరం భూసేకరణ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు

# కమ్మని తెలుగు కిచెన్ మరియు రెస్టారెంట్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోనీ మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని అలాగే రెస్టారంట్ ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సోము, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి రమణి పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆపరేషన్ ముస్కాన్ పోలీస్ బృందం



**ఆలేరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికుల నిర్మూల కోసం విస్తృతంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా యాదాద్రి డివిజన్ ముస్కాన్ పోలీస్ టీం సభ్యులు జులై 17న ఆలేరు మండలంలోని మంతపురి గ్రామ శివారులో గల పౌల్ట్రీ ఫామ్ లో పనిచేసే ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు కార్మికుల పిల్లలను గుర్తించి, మంతపురి ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు డివిజన్ ఇస్కాన్ టీం ఇంచార్జి, ఎస్సై బాణావత్ ఆనంద్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు చిన్నారులకు పాఠశాల బ్యాగులను, పెన్నులను పోలీసు బృందం పంపిణీ చేసింది. సొంత ఖర్చులతో పిల్లలకు స్కూల్ బ్యాగులు, పెన్నులను అందజేసిన పోలీస్ టీం సభ్యులను విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్, రాజు నాయక్, రవితేజ, అశోక్, మహిళా కానిస్టేబుల్ కృష్ణా భవాని, పిల్లల సంక్షేమ శాఖ సిబ్బంది హరిబాబు, ఎన్జీవో అశ్విని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

# భూ ఆక్రమ దారులకు రాపూరు ఎమ్మార్వో చెక్




**రాపూర్ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** రాపూరు మద్దిలమడుగు సెంటర్ బిట్ 3 లో సర్వే నంబరు 1080 /3 ప్రభుత్వ భూమిని గత కొంతకాలంగా పల్లి పాటి రమణయ్య కబ్జా చేసి ఆ భూమిలో లేఔట్ లేసి కొన్ని ప్లాట్లు అమ్మడం జరిగింది. గతంలో రెవెన్యూ సిబ్బందికి కొంతమందికి అప్పుడు తహసీల్దార్ పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చినందున వారు కూడా భూమిలోకి దిగడంతో అతను ప్లాట్లన్నీ సరి చేసి రాత్రులు మామిడి చెట్లు వేయడం జరిగింది. అప్పటినుండి వివాదం జరుగుతుండడంతో తాసిల్దార్ పి నరసింహ ఎట్టికె లకు ప్రభత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇందిరా కాలనీలో నాలుగిళ్ళు ఇ తను అధీనంలో ఉన్నాయని వీటి పైన కూడా విచారం జరిపిస్తామని విఆర్ఓ రాజేశ్వరి తెలిపారు..

# గిరిజన పిల్లలకు భరోసా ఇచ్చిన దేవరకొండ వంశీకృష్ణ




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల సరుగుడు పంచాయతీ శివారు మాసంపల్లిలో శుక్రవారం దేవరకొండ వంశీ మిత్ర బృందంతో గిరిజన ప్రాంతం పర్యటించి అక్కడ చదువుకున్న బాలబాలికులకు తినుబండారాలు పంచి వారికి భరోసాగా ఉంటానని వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వారిని గొడుగు కిందకి చేర్చి పిల్లలను ఉత్సాహపరిచి గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కోసం గిరిజనులు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ త్రినాథ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సమస్యలు పరిష్కరించండి



**క్రిష్ణగిరి జులై 25 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బోయ బొంతిరాళ్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ జె .రవి మోహన్ పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ను కోరారు. శుక్రవారం మండలంలోని బోయ బొంతిరాళ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ కు గ్రామంలో నెలకొన్న పలు సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చారు. గ్రామంలో ప్రస్తుతం ప్రజలు వినియోగించుకుంటున్న తాగునీటి బోరులో 80% శాతం ఫ్లోరైడ్ ఉందని ఈ నీటిని తాగడం వల్ల గ్రామంలో ఎక్కువ శాతం డయాలసిస్ బారిన పడుతున్నారని ఆ బోరు స్థానంలో మరొక కొత్త బోరు నిర్మించి గ్రామానికి ఫ్లోరైడ్ సమస్య లేకుండా చేయాలని సర్పంచ్ రవి మోహన్ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును కోరారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి నూతన భవనం నిర్మించాలని హంద్రీనీవా ప్రధాన కాలువ నుండి సాగునీటి కోసం చిన్న కాలువలు ఏర్పాటు చేసి గ్రామ రైతులను ఆదుకోవాలని పలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు.

# శ్రావణమాసం సందర్భంగా సిద్దేశ్వరంలో పూజలు,



**సీతారాంపురం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండలంలోని పుణ్యక్షేత్రమైన శ్రావణమాసం మొదటి శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి, ఈ పూజల్లో భాగంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, నిర్వహించారు, ఈ సిద్దేశ్వరాలయాన్ని జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు, ఈ ఆలయము నందు సంవత్సరంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది, శ్రావణమాసం మొదటి శుక్రవారం కనుక భక్తుల అధిక సంఖ్యలో వచ్చి తీర్థప్రసాదాలు తీసుకున్నారు,

# చెరువులకు నీళ్లు మళ్లించే ప్రాజెక్టుకు కేఈ కృష్ణమూర్తి పేరు పెట్టాలి



**క్రిష్ణగిరి జులై 25 (అఖండ భూమి న్యూస్):** హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుండి ఉమ్మడి కర్నూలు జిల్లా లోని 68 చెరువులకు నీళ్లు మళ్లించే ప్రాజెక్టుకు మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి పేరు పెట్టాలని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ అలంకొండ నబి సాహెబ్ ,మండల టిడిపి అధ్యక్షులు మర్రి శ్రీరాములు తోపాటు మండల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని ఆలంకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణాజలాలతో కాలువ పరిసర ప్రాంత రైతులు మాత్రమే పంటలు పండించుకుంటున్నారని జిల్లాలో చాలా గ్రామాలకు వర్షపు నీరే ఆధారమన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న రైతులు సైతం హంద్రీనీవా నీళ్లతో పంటలు పండించుకునేందుకు ఆయా గ్రామాల్లో ఉన్న చెరువులకు నీళ్లు మళ్లించేందుకు ఈ ప్రాజెక్టు నుండి చిన్న కాలువలను నిర్మించాలని ఆనాడే మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు అనుమతులు మంజూరు చేయించారన్నారు. పత్తికొండ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని మరికొన్ని గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలకు నీళ్లు మళ్లించేందుకు నిర్మించిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేసిన మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి పేరు పెట్టడం సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి గురుస్వామి, రఫీ, లక్ష్మీనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్టర్, హెల్పర్, దౌర్జన్యం



**సీతారాంపురం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** సీతారాంపురం మండలంలోని పడమటి రొంపి దొడ్ల గ్రామం యందు విద్యుత్ స్తంభము ఏర్పాటుపై గ్రామం నందు ఘర్షణ తలెత్తింది, విద్యుత్ శాఖ రూల్స్ ప్రకారం జనావాసాలకు 100 అడుగుల దూరంలో ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేసి గ్రామంలోని ఇళ్లకు విద్యుత్ సరఫరా చేయమని ఒక చట్టం అనేది విద్యుత్ శాఖ పరిధిలో ఉన్నది, కానీ ఆ గ్రామం యందు విద్యుత్ శాఖలో పనిచేసే హెల్పర్ కృష్ణారెడ్డి, విద్యుత్ పనులు చేయించుచున్న ఒక ప్రైవేటు వ్యక్తి ( కాంట్రాక్టర్) తో లాలూచీపడి జనావాసాల దగ్గర ఏర్పాటు చేస్తామని ప్రజల మీద దౌర్జన్యం చేస్తున్నారు, మీరు ఏం చేసుకుంటే చేసుకోండి అని దుర్భాషలాడుతూ గ్రామ ప్రజల మీదికి తిరగబడి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు, ఇండ్ల మధ్య ట్రాన్స్ఫరం నిర్మాణం జరిగితే చాలా ప్రమాదకరంగా ఉంటుంది అని ప్రజలు చెబుతున్న వారు వినిపించుకునే పరిస్థితి లేదని అర్థమవుతుంది, ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకునే పరిస్థితి శూన్యం, ఈ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు ఆపకపోతే గ్రామంలోని ప్రజలు విద్యుత్తు ఆఫీసు దగ్గర నిరసన కార్యక్రమం ఉంటుందని, ఆ తర్వాత ఎస్ఐ గారికి వినతి పత్రం అందించి మాకు న్యాయం చేయాలని కోరడమైనదని వివరించారు,,,

# త్వరలో కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తాం

**జహీరాబాద్ ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కంకోల్ లో కూరగాయల మార్కెట్ పశువుల సంత ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. శుక్రవారం గ్రామానికి చెందిన ప్రతినిధులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంకోల్ గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



**సదాశివనగర్ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుత వర్షాకాలం ప్రజలు నీటినిల్వ ఉండకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య కార్యకర్త లలిత సంగీత అన్నారు. శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో పలు కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సరైన జాగ్రత్తలు పాటిస్తూ, వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పడాలని చెప్పారు. ప్రతి పది మందిలో నలుగురు జలుబుకు, ఇద్దరు జ్వరంతో కూడిన సీజనల్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. విష జ్వరాలు అకస్మాత్తుగా వచ్చి, తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెప్పారు. 102 డిగ్రీల జ్వరంతో తీవ్రమైన తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, నిస్సత్తంగా మారిపోతారని తెలిపారు. కొందరిలో ఒంటి దుద్దుర్లు, వాంతులు, అరుదుగా విరోచనాలు కనిపిస్తాయని వివరించారు. మరి కొంతమందిలో జబ్బులు వంటి లక్షణాలు ఏవి లేకుండానే జ్వరాలు వస్తాయని అన్నారు. విష జ్వరాల తో అప్రమత్తంగా ఉండేందుకు ప్రజలు నీటి నిల్వ ఉండకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యతను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ గోరువెచ్చని నీరు తాగి, సీజనల్ వ్యాధుల బారి నుండి రక్షించుకునేందుకు అవగాహన కల్పిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సునంద, వైద్య విభాగం అధికారులు, ఆశా వర్కర్లు సుజాత, సరస్వతి, రాధా, శోభ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## విశ్రాంత ఉపాధ్యాయులు నరసయ్య జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ





**ఆలేరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, కనకదుర్గా మాత ఆలయ ప్రథమ అధ్యక్షులు మొరిగాడి నరసయ్య జ్ఞాపకార్థం శుక్రవారం నాడు ఆయన కుటుంబ సభ్యులు శ్రీ కనకదుర్గ ఆలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## సంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గా వి. నీలిమ బాధ్యతల స్వీకరణ.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** వి. నీలిమ . సంగారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ( డి టి డబ్ల్యూ ఓ ) ఎఫ్ ఏ ఎస్ సి (ఫుల్ అడిషనల్ ఛార్జ్) గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఐ.ఏ.ఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలసి, పూల మొక్క అందజేశారు.

## వార్డులోని సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నేతలు...



**ఆలేరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని కురుమ సంఘం నుండి నవజీవన్ బేడీ ఫ్యాక్టరీ వరకు అపరిష్కృతంగా ఉన్న మురుగు కాలువను పూర్తి చేసి, దోమల నివారణ కోసం రసాయన పదార్థాలను పిచికారి చేయాలని బిఆర్ఎస్ నాయకులు పత్తి వెంకటేష్, ఆలేటి అజయ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని దూడల యాదగిరి ఇంటిముందుగల ఆలేతి నరసింహులు నివాసం శిథిలవస్తకు చేరి పందులు, కుక్కలకు నిలయంగా మారిందని అన్నారు. ఆ నివాసం ముందు నుండి ప్రయాణించే బాటసారిలపై కుక్కలు అనేకసార్లు దాడి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కాలనీలోని ఆలేటి అజయ్ కుమార్ నివాసం ప్రక్కనగల కొయ్యడ ఆంజనేయులు నివాసం శిథిలవస్తకు చేరుతుందని అన్నారు. శిథిలవస్థకు చేరుకున్న నివాసాలనుపట్టణ ప్రగతిలో తొలగించి, ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి గోరిమియా, సీసా ప్రవీణ్, మోర్తాల సంతోష్ రెడ్డి, ఎస్.కె మహముద్, నరేష్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు....

## దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ నేరాలపై అవగాహన...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** దొంగతనాలు రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై బస్టాండ్ ఆవరణలో శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనాలను అతిక్రమిస్తే వారిపై కేసులు నమోదు జరుగుతాయని అన్నారు. గంజాయి, డ్రగ్స్ సేవించి యువత పెడదారిన పడవద్దని, మహిళలు, చిన్నారులపై అత్యా నేరాలు, అలియా వివాహాలు, లైంగిక నేరాల పట్ల అవగాహన కల్పించారు. యువతి యువకులు తల్లిదండ్రుల మాట వినాలని వారిని గౌరవించాలని సెల్ ఫోన్స్, యూట్యూబ్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, సోషల్ మీడియాలతో జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. మరోసారి టీం టోల్ ఫ్రీ నెంబర్ 1098 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. పోలీస్ కళాబృందం అర్థమయ్యే తరహాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇంచార్జ్ రామంచ తిరుపతి, శేషారావు పాటలు మాటల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు , ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణి చేసిన టిపిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండలం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండల కేంద్రంలో మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీ ఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన ?4,88,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు ఈ ప్లాంట్ ను నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారి సొంత నిధులతో ఏర్పాటు చేయడం విశేషం ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న ఈ తాగునీటి సమస్య ఈ మినీ వాటర్ ప్లాంట్ ద్వారా ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం వచ్చిందని అన్నారు అనంతరం సీ ఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులు మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న ఆరోగ్య ఆర్థిక ఇబ్బందుల్లో ఈ సహాయం ఎంతో భరోసాగా నిలుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తమకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆవుల రాజిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగరి మల్లేశం గౌడ్ ఉపాధ్యక్షులు గోవర్ధన్ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవనగారి శేఖర్ మాజీ సర్పంచులు నాయిని వెంకట్ గౌడ్ గజిని నరసింహులు శ్రీనివాస్ శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజారావు ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలు నిర్మించాలి



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజా సంఘాల నాయకులు...

**ఆలేరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** పీడిత ప్రజలకు కోసం తన సొంత ఊరును, కుటుంబాన్ని వదిలి పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లాలో విప్ల ఉద్యమానికి అంకితమై పోరాడిన విప్లవ నాయకులు రాజారాం అలియాస్ చాగంటి అంజన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు రాజారాం నాలుగో వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో రాజారావు చిత్రపటానికి వారు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామానికి చెందిన రాజారావు పార్టీ అవసరాల కోసం నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లాలో విప్లవోద్యమానికి అంజితమై, పార్టీ కోసం, ప్రజల కోసం తన యావత్ జీవితాంతం పోరాడిన గొప్ప నాయకులు అని కొనియాడారు. దేశంలో ప్రజలందరూ సమానత్వంతో జీవించాలని, ప్రతి ఒక్కరికి ఉపాధి, కూడు, గూడు ఉండాలనే వృధా సంకల్పంతో ప్రజా ఉద్యమాలకు అంకితమైన గొప్ప నాయకులు రాజారావు అని అన్నారు. మనిషిని మనిషి దోచుకునే విధానాన్ని అంతం చేయాలని, దోపిడీ లేని సమ సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా వివరించారు. అతి కొద్ది మందికి ఉపయోగపడే అసమానతలతో కూడుకున్న దోపిడీ సమాజాన్ని కూలదోసి, సమత, మమతలతో కూడిన సమానత్వంతో, సామాజిక న్యాయాన్ని అందించే నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించేందుకు రాజారావు చేసిన పోరాటాలు ఎనలేనివని చెప్పారు. అనారోగ్యంతో అమరులైన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న దోపిడీ పాలకవర్గాలు ప్రజల కోసం ఏమాత్రం ఆలోచించకుండా పాలన చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేస్తున్నట్టు ప్రచార ఆర్భాటాలు చేస్తూ, ప్రజలను ఆకర్షించడానికి, తప్పుదోవ పట్టించేందుకు తాపత్రయ పడుతున్నాయని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని వివరించారు.నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు నమ్మిన బంటుగా వ్యవహరిస్తూ, దేశ సహజ సంపదను దోచిపెడుతున్నాయని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్న ఆదివాసీలను, మావోయిస్టులను, ప్రజలను కాల్చి చంపుతూ బూటకపు ఎన్కౌంటర్ల అల్లుతున్నారని ఆరోపించారు. సమసమాజ స్థాపన కోసం అమరులైన అమరవీరుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నేతలు ప్రజాపోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా నాయకులు పంజాల మురళి, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, నాయకులు గద్దం వెంకయ్య, సుంచు రాములు, ఇక్కిరి బీరయ్య, మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు....

## సైనిక నీకు వందనం, భారత భువి నీ త్యాగాలు మారువదు..!

### కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 25 (అఖండ భూమి న్యూస్):** జూలై 26 గురువారం నాడు కార్గిల్ విజయ్ దివస్, ప్రతి సంత్సరం కార్గిల్ లోమరణించి న వీరసైనికుల త్యాగాలను స్మరించుకుంటు జరుపు కుంటాం. మే 3,1999 నుండి జూలై 26 వరకు జరిగింది.పాక్ సైన్యం భారత్ పై పన్నిన కుట్ర లో భాగంగా జమ్మూకాశ్మీర్ లోని కార్గిల్ ను అక్రమించాలని పన్నాగం పన్నిన పాకిస్తాన్ కు భారత సైనికులు విరోచితంగా పోరాడి వారి దుశ్చర్యలను నిరోధించి భారత్ మరోమారు పై చేయిగా నిలిపారు.నిజమైన దేశభక్తి అంటే దేశాన్ని కాపాడేం దుకు ప్రాణాలర్పించే కార్గిల్ వీరులు వంటి వారు అని నిక్కిచ్చిగాగ చెప్పవచ్చు. మన సైనికుల శౌర్యాన్ని దేశం పై త్యాగాన్ని గుర్తుచేసే చరిత్రలో ఒక మైలురాయి. టోల్డింగ్, టైగర్ హిల్ ,పటోల్ డ్రస్ వంటి దుర్భేద్యమైన ప్రాంతాలలో ఉం డి పోరాడారు మన సైనికులు. కెప్టెన్ విక్రమ్ పాత్ర ,గ్రెనీడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్ మొదలగు వారు ప్రాణాలు వదిలారు వీరికి మరణాంత రం పరమవీరచక్ర లాంటి అత్యున్నత బిరుదులను అందించారు. కార్గిల్ యుద్ధం లో 527 మంది జవాన్లు వీరమరణం పొందారు 1300 మంది సైనికులకు తీవ్రగాయాల య్యాయి. 2025 లోను పహల్గామ్ దాడులు కూడా ప్రతికారంగా ఆపరేషన్ సింధూ ర్ పేరుతో మనం







పాకిస్తాన్ తిప్పి కొట్టగలిగాం 1965, 1971, 1999, 2005 ఏ ఒక్క సారి పాకిస్తాన్ పై చేయి సాధించలేదు. దీనికంతటికి కారణం భారతీయ జవాన్ల త్యాగం వారి దేశభక్తి. నేటి సమాజంలో తల్లిదండ్రులు గురువులు సైనికుల త్యాగాల ను గుర్తు చేసుకుంటూ పసి మనసుల్లో దేశభక్తిని చాటాలి. జై జవాన్ జై కిసాన్ ఇవే దేశాని కి ప్రధాన భూమికలు.

## తల్లిదండ్రులను మించిన దైవం మరొకటి లేదు



-వర్ధంతి సభలో సిఐ సత్యనారాయణ గౌడ్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలం చేపూర్ లోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మీనుగు లక్ష్మన్న 12వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు సిఐ సత్యనారాయణ గౌడ్ పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ మానవత్వం మరచిపోతున్న రోజుల్లో సాధారణ పోలీస్ రాజేశ్వర్ తండ్రి జ్ఞాపకార్థం గత మూడు సంవత్సరాలుగా సేవలు చేయడం అభినందనీయమని రాజేష్ వర్మ అభినందించారు. తల్లిదండ్రులకు మించిన దైవం మరొకటి లేదన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని, చెడు అలవాటులకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్న క్లాసు నుండే విద్యార్థులు ఒక గోల్ ను ఏర్పాటు చేసుకుని సాధించాలన్నారు. తల్లిదండ్రులు ఉన్నప్పుడే వారికి సేవలు చేసుకోవాలని, ఇప్పుడు సేవలు చేసుకోకపోతే తర్వాత బాధలను అనుభవిస్తామన్నారు.రాజేశ్వర్ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన తండ్రి రెండో వివాహం చేసుకోకుండా కొడుకులను ప్రయోజకుడ్ని చేశారన్నారు. రాజేశ్వర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా 110 మంది విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. రాజేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో పదిమందికి సేవ చేస్తున్నామంటే కేవలం మాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు మాకు నేర్పిన సేవా భావమే అందుకే ఈ ప్రక్రియను మేమెప్పుడూ సేవగా భావించలేదు బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ఈ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చేతన కుమారి. ఉపాధ్యాయులు చంద్రకళ. గీతాంజలి.రవి. గంగాధర్. తాజా మాజీ సర్పంచ్ ఇందూర్ సాయన్న. సమాజ సేవకుడు గడ్డమీది లింగం గౌడ్. మాజీ ఎంపీటీసీ జన్నెపల్లి గంగాధర్. వీడీసీ అధ్యక్షుడు సారంగి శ్రీకాంత్. మాజీ ఉపసర్పంచ్ డిష్ రాజు. డాక్టర్ శంకర్ దాస్. చిట్యాల పోశెట్టి. గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనే పెద్ద బోగస్

-దళితులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ

-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలి

-దళిత బిడ్డకు అండగా బిఆర్ఎస్ పార్టీ

-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనే పెద్ద బోగస్ అని,హామీలు నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యాడని రాష్ట్రంలో దళితులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కాంగ్రెస్? ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దెదించుతామని బీఆర్?ఎస్? వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్ అన్నారు.శుక్రవారం లింగంపేటలో నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ గర్జన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ దళితుల పట్ల రేవంత్? ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.దళితుల జీవితాలలో ఒక అద్భుతమైన మార్పు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్క గ్యారంటీ కూడా అమలు కాలేదని,ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు.రేవంత్ రెడ్డిలో ఇద్దరు ఇద్దరు అపరిచితులు ఉన్నారని ఒకరు రాము,ఇంకొకరు రెమో అని ఎద్దేవ చేసారు.

### సాయిలుకు జరిగిన అవమానం క్షమించరానిది..

లింగంపేటలోని అంబేద్కర్? విగ్రహం వద్ద ఇటీవల మాజీ ఎమ్మెల్యే జాజాల ఫొటోతో ఫ్లెక్సీ పెట్టిన మాజీ ఎంపీపీ సాయిలుకు



పోలీసులు చేసిన అవమానం క్షమించరానిదన్నారు. ప్రభుత్వం అండచూసుకునే వారు అలా ప్రవర్తించారన్నారు. ఆయనకు జరిగిన అవమానాన్ని తెలంగాణకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్? ఆదేశాల మేరకు లింగంపేటకు వచ్చానని.. ఆనాడు జరిగిన ఘటనకు బద్లా తీసుకుంటామని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సాయిలును సభలో సన్మానించారు.

### ముదాం సాయిలు ఇంట్లో భోజనం చేసిన కేటీఆర్

సభ అనంతరం ముదాం సాయిలు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్,గంప గోవర్ధన్,హనుమంతు షిండే,బాజీరెడ్డి గోవర్ధన్,మాజీ జెడ్పి చైర్మన్ రాజు,నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో 'వికలాంగుల మహా గర్జన' సన్నాహక సదస్సు: పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డిలో జరగనున్న 'వికలాంగుల మహా గర్జన' సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పాల్గొనడానికి ఆయన స్వయంగా సంగారెడ్డికి వస్తున్నారు. జిల్లాలోని ప్రతీ గ్రామం నుండి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత కార్మికులు, %ష్ట్రఅజ% బాధితులు, కిడ్నీ బాధితులు ఈ సన్నాహక సదస్సుకు తరలి రావాలని మంద కృష్ణ మాదిగ కోరారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పటాన్‌చెరు నియోజకవర్గం యమ్ ర్ పి స్, వీ ఛ్ పి స్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ రామాలయం వద్ద పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వీ ఛ్ పి స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్లాపూర్ ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, వికలాంగులకు రూ. 6,000, వృద్ధులు, వితంతువులకు రూ. 4,000, ఒంటరి మహిళలకు రూ. 4,000, మరియు కండరాల క్షీణత బాధితులకు రూ. 15,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, టీ ము డి ఏ రాష్ట్ర నాయకులు మడపతి రవికుమార్ కూడా జూలై 28న జరిగే సదస్సులో వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం యమ్ స్ పి పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి పోటోళ్ల వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఇంచార్జి కొంగరి కృష్ణ, ఎమ్ ర్ పి స్ జిల్లా నాయకులు బండా రాజు మాదిగ, మండల నాయకులు గంపలి సామెల్, బండ కృష్ణ మాదిగ, గంపలి ప్రశాంత్, బండ యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

### ప్రభుత్వ విప్ బీర్ల సూచన....



**ఆలేరు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచించారు. వర్షాల నుండి రక్షించుకునేందుకు ప్రజలు తమ నివాసాలలోనే ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితులలో మాత్రమే బయటకు వెళ్లాలని చెప్పారు. వాగులు పొంగే ప్రమాదం ఉండడంతో చెట్లు, విద్యుత్తు స్తంభాలు, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ప్రజలు ఉండాలని తెలిపారు. అధికారులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికి అప్పుడు సహాయ సహకారాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు....

